## మంత్రి హరీష్‌రావును కలిసిన దేవి రవీందర్



**గజ్వేల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయానికి బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టినందుకు సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపిటిసిల ఫోరం జిల్లా కన్వీనర్ అరిగె అశోక్, సర్పంచ్ బచ్చలి మహిపాల్ తదితరులు ఉన్నారు.

మంత్రి హరీష్‌రావుకు పూలబొకే అందజేస్తున్న దేవి రవీందర్



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## గ్రూప్స్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**

టిఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1,2,3,4, ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సి, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్ష లకు ఉచితంగా 5 నెలల పాటు ఫౌండేషన్ కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి కవిత, టిఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 14 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. 21న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దరఖాస్తున్న చేసుకున్న అభ్యర్థులకు ప్రవేశ పరీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు. 100 మంది అభ ్యర్థులకు జూన్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉచిత భోజనం, హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9182220112, 9553167760కు ఫోన్ చేయాలన్నారు.



మన్ కీ బాత్ ప్రోగ్రాం వీక్షిస్తున్న బిజెపి నాయకులు, ప్రజలు

### కోట్లాది మంది ప్రజల మనోభావాలకు

## ప్రతిరూపమే ప్రధాని మన్ కీ బాత్

### బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

కోట్లాది మంది ప్రజల మనోభావాలకు ప్రతిరూపమే ప్రధాని మన్ కీ బాత్ ప్రోగ్రాం అని బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మన్ కీ బాత్ 100 ఎపిసోడ్ నేపథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలో బిజెపి కౌన్సిలర్ రాధవేణు గోపాల్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్ కీ బాత్ ప్రోగ్రాంను పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి వీక్షించిన అనంతరం అయన మాట్లాడుతూ ప్రధాని మన్ కీ బాత్ ప్రోగ్రాంకు ప్రజల నుంచి చక్కటి స్పందన లభించిందన్నారు. ప్రతి నెల చివరి అదివారం ప్రసారమయ్యే మన్ కీ బాత్ ప్రోగ్రాం జనబాహుల్యానికి ఎంతగానో దగ్గరైందన్నారు. దేశంలోని మారుమూల ప్రాంతాల్లో జరిగే అంశాలపై ప్రధాని ప్రస్తావించడం హర్షిందగ్గ విషయమన్నారు. వివిధ రంగాల్లో భారతీయులు సాధించిన విజయాలతో సహా అనేక విషయాలు ప్రధాని మోడీ ప్రజలతో పంచుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు విద్యాసాగర్ రావు, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశం, గంగాడి మోహన్‌రెడ్డి, ఉపేందర్ రావ్, కొత్తపల్లి వేణుగోపాల్, జనార్దన్, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### టిఆర్‌విఎస్ సోషల్ మీడియా రాష్ట్ర ఇన్‌చార్జిగా దేవేందర్

**మునిపల్లి, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి(టిఆర్‌వీఎస్) రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జిగా మునిపల్లి మండలం బుసారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెద్దాపురం దేవేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా టిఆర్వీఎస్ వ్యవస్థాప అధ్యక్షుడు మొహమ్మద్ మున్నా ఆదివారం మల్లేశంకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇస్తున్న సంక్షేమ పథకాలు, జీవోలు దివ్యాంగుల సమ స్యలు ఎప్పటికప్పుడు దివ్యాంగులకు తెలియ చేస్తానన్నారు. నాపై నమ్మకంపతో సోషల్ మీడియా ఇంచార్జిగా నియమించిన టిఆర్వీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మొహమ్మద్ మున్నాకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఫైకినయీమ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రజా పోరుబాట.. జీపు జాత ప్రారంభం



ప్రజా పోరుబాట జీపు జాతను ప్రారంబిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి

**జహీరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ జహీరాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజా పోరుబాట జీపు యాత్రను పట్టణ శివారులోని భరత్‌నగర్‌లో పార్టీ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్ ప్రారంబించారు. ఈసందర్భంగా జలాలుద్దీన్ మాట్లాడుతూ డివిజన్ కార్యదర్శి కె.నర్సింలు నేతృత్వంలో పోరు జీపు యాత్ర కొనసాగుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరుబాట జాతను నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తామన్నారు.ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాన మంత్రి నరేంద్ర మోది పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగిస్తున్నారని విమర్శించారు. ఎల్‌ఐసి, బిహెచ్‌ఈఎల్, ఎయిరోప్రర్ట్ రైల్వే, బిఎస్ఎన్ఎల్ తదితర సంస్థలను నిర్వీర్యం చేసి అంబాని, ఆదానీలకు కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశానికి అంటాయని, సామాన్యులు బతుకులు భారం అవుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి ప్రజలు బుద్ది చెప్పడం తధ్యమన్నారు. సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, రాష్ట్ర నాయకులు ప్రకాష్‌రావు తదితరులు హాజరుకానున్నట్లు జలాలుద్దీన్ పేర్కొన్నారు.

### వైభవంగా వాసవీ అమ్మవారి జయంతి వేడుకులు

#### వాసవీ నామాలతో అమ్మవారిని పూజించిన భక్తులు

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలో అదివారం వాసవి అమ్మవారి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీసంతోషిమాత దేవాలయం నుంచి వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని పల్లకిలో మోసుకొని పట్టణంలోని ప్రధాన వీధులగుండా ఆర్యవైశ్య భవనం వరకు ఊరేగించారు. అనంతరం ఆర్యవైశ్య భవనం వద్ద అమ్మవారి జెండాను ఆవిష్కరించారు. అమ్మవారికి 102 కలశాలలో అభిషేకం, కుంకుమ పూజలు, హోమం నిర్వహించిన అనంతరం అన్నదానం చేశారు. సాయం త్రం శ్రీశివ పార్వతుల కళ్యాణం నిర్వహించి వాసవీ అమ్మవారికి సప్తహారతులు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారికి పవళింపు సేవతో జయంతి వేడుకలను ముగించారు. వాసవి నామాలతో అమ్మవారిని భక్తులు పూజించారు. కార్యక్రమంలో అర్యవైశ్య భవనం, వాసవీక్లబ్, కుల సంఘం ప్రతినిధులు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని వెండి చీరతో అలంకరించారు.



అమ్మవారి పల్లకి సేవ నిర్వహిస్తున్న దృశ్యం





పూజలందుకుంటున్న ఏడుపాయల వనదుర్గాదేవి, అమ్మవారి దర్శనానికి బారుల తీరిన భక్తులు

## భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల

**పాపన్నపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారుతల్లిగా విరాజిల్లుతున్న వనదుర్గ భవానిమాత క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. ఆదివారం సెలవు దినం, విద్యార్థులకు వేసవి సెలవు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పిల్లాపాపలతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలను కిటకిటలాడాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి సన్నిదికి బోనాలు సమర్పించి, ఒడి బియ్యం నింపడం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

భక్తుల సౌకర్యార్థం పాలక మండలి, అధి కారులు తగిన చర్యలు చేపట్టారు. భక్తులకు అమ్మ వారి దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా పాలక మం డలి బాధ్యులు వెంకటేశం, మనోహార్, మోహన్ రావు, శ్రీనివాస్‌రావు, పెంటయ్య, సాయిలు, బాగా రెడ్డి యాదయ్య, చక్రపాణిలతో పాటు ఆలయన సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రవి, మహేష్, యాదగిరి, నర్సింలు, వరుణచారి తగు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయ అర్చకులు శంకర్‌శర్మ, పార్దివశర్మ, రాము శర్మ, రాజశేఖర్‌శర్మ, రాజేష్‌శర్మ, నాగరాజుశర్మ వేద మంత్రలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధర్యంలో బందోబస్తును నిర్వహించారు.



అమ్మవారికి అభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

## కన్యకాపరమేశ్వరి సూక్తులు అనుసరణీయం

### -మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** వాసవీ కన్యకాపరమేశ్వరిమాత సూక్తులు అనుసరణీయమని, వారు చూపిన మార్గంలో పయణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి చెరుకు పాలతో అభిషేకించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడారు. కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకల్లో పాల్గొన్న వారందరికీ అమ్మవారి అనుగ్రహం ఉంటుందని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నందు పంతులు, శంకర్ పంతులు, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నాచారం దేవాలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఆర్యవైశ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

**ప్రజ్ఞాపూర్‌లో...**

శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి సందర్భంగా ఆదివారం ప్రజ్ఞాపూర్‌లో ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో వైశ్య భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైశ్య సంఘం నాయకులు గోపిశెట్టి అశోక్ మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు కుల దైవమైన కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామన్నారు. అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రొద్దుటూరి నరేందర్, కూర నరేష్, ప్రొద్దుటూరి శ్రీనివాస్, చంద సందీప్, ప్రొద్దుటూరి ఆంజనేయులు, ప్రొద్దుటూరి రవీందర్, గంగిశెట్టి భాస్కర్, గోపిశెట్టి రవి కుమార్, ప్రొద్దుటూరి శేఖర్, పెద్ది రమేష్, కూర నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా మహంకాళి బోనాల పండుగ

**మిరుదొడ్డి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో అదివారం మహంకాళి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సోలిపేట రామలింగారెడ్డి, మామిడి మోహన్‌రెడ్డి, యాదగిరి, గజ్జల సాయిలు, సత్యనారాయణ, భాస్కరాచారి, సూకూరి లింగం, శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు హైమత్, శ్రీనివాస్, నర్ర రాజేందర్, సల్ల స్వామి పాల్గొన్నారు.



మంత్రి హరీష్‌రావకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## సచివాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నర్సాపూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నూతనంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబెద్కర్ నూతన సచివాలయ ప్రారంభోత్సవంలో ఆదివారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆర్థిక మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్‌పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేషం, కోశాధికారి నర్సమ్మ

**నర్సాపూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లేషం, కోశాధికారి కె.నర్సమ్మ తెలిపారు. ఆదివారం సిఐటియుకార్యాలయంలో వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేసి కార్మిక చట్టాలను తీసుకువచ్చామని అన్నారు.మేడే స్పూర్తిగా పనిచేసే ప్రతి ఒక్కరు పోరాటాలకు సిద్దం కావాలని వారు పిలుపునిచ్చారు. కాగా ఈమేడే వారోత్సవాల్లో బాగంగా ప్రతి రోజు ఏదో ఒక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేగాక మేడే కార్యక్రమాలకు ఒక ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా అడ్వొకెట్ శ్రీనివాస్, కోకన్వీనర్‌గా వెంకటేశ్ కవి,కమిటీ సభ్యులుగా కడారి నాగ రాజు, విష్ణువర్ధన్, శేఖర్, పుష్ప, నాగేశ్, రాములు, అశోక్, మహేశ్, సంగీత, అనిత లను ఎన్నుకున్నారు ఈ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో వారం రోజుల కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు.ఈ మేరకు మేడె ఉత్సవాల్లో కార్మికులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మేడె వారోత్సవాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లేషం, కోశాధికారి కె.నర్సమ్మ లు కోరారు. ఈకార్యక్రమంలో శంకర్, మాధవి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లేషం, నర్సమ్మ



కానిస్టేబుల్ రాత పరీక్షా కేంద్రాన్ని తనిఖీచేస్తున్న ఎస్‌పి రమణకుమార్

## ముగిసిన కానిస్టేబుల్ చివరి రాత పరీక్ష

### -99.13 శాతం హాజరైన అభ్యర్థులు

### -పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్‌పి రమణకుమార్

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** పోలీసు కానిస్టేబుల్ తుది రాత పరీక్ష ఆదివారంతో ముగిసాయి. పరీక్షకేంద్రాలను జిల్లా ఎస్పీ ఎం. రమణకుమార్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కానిస్టేబుల్ తుది పరీక్షలను 3368 మంది అభ్యర్థులు రాయాల్సి ఉండగా 3339(99.13 శాతం) మంది అభ్యర్థులు హాజరైనట్లు ఎస్‌పి రమణకుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 7 పరీక్షల కేంద్రాలవద్ద ప్రత్యేక బందోబస్తును నిర్వహించినట్లు, పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని ఎస్‌పి పేర్కొ న్నారు. పరీక్షలను ప్రశాంతంగా రాసిన అభ్యర్థులను, సజావుగా సాగేలా విధులు నిర్వహించిన పోలీసు యంత్రాంగాన్ని జిల్లా ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



సంగారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

**మునిపల్లి, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** గురుకులాల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి మునిపల్లి మండలం బుదేర చౌరస్తాలోగల గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలో ఫుడ్ ఫాయిజన్‌తో 14 మంది అస్వస్థతకు గురై సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైదు ్యలకు సూచించారు. వసతిగృహాల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే ఫుడ్ తప్ప విద్యార్థుల పేరెంట్స్ తీసుకువచ్చే ఎలాంటి ఆహార పదార్థాలను లోపలికి అనుమతించకూడదని సంబంధిత హాస్టు వార్డన్లు, ప్రిన్సిపాల్లను ఆదేశించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఉన్న ప్రేమతో తీసుకువచ్చిన పాయసం వల్లనే ఈ ఘటన జరిగిందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రీజినల్ ఇంచార్జి భీమయ్యకు సూచించారు. ఇదిలా ఉంటే కాలేజీలో వీరేకాకుండా ఇంకెవరైనా పాయసం తీసుకున్నారా అనే కోణంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే 14 మంది మాత్రమే పాయసంతో అస్వస్థతకు గురయ్యారని వైద్యులు నిర్ధారించారు.

## సిఎం ఏ నిర్ణయం తీసుకున్నా అది ఒక చరిత్ర

### ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



సిఎం కెసిఆర్‌కు పూల బొకే అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది ఒక చరిత్ర సృష్టిస్తుందని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా సిఎం కెసిఆర్‌ను కలిసి పూల బొకే అందించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ నిర్మాణం మరియు ప్రారంభం చరిత్రాత్మకమన్నారు. సచివాలయం తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక అన్నారు. భారతదేశ చరిత్రలో తెలంగాణకు మాత్రమే సాధ్యమన్నరీతిలో అద్భుత నిర్మాణ ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. ప్రపంచం ముందు రాష్ట్రాన్ని సగర్వంగా నిలిపిన మహానేత కెసిఆర్ అన్నారు. అంతర్జాతీయ నగరాలకు ధీటుగా హైదరాబాద్ నగరం తయారైందని, భారతదేశం మొత్తం సిఎం కెసిఆర్‌వైపు చూస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను దేశ ప్రజలు కోరుకుంటున్నారని, భవిష్యత్తులో రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండాలని సిఎం కెసిఆర్ భావిభారత ప్రధాని కావాలని ఆకాంక్షించారు.

## ఘనంగా కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు

**సదాశివపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలను ఆర్యవైశ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఆర్యవైశ్య మహిళలు కళశాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో కొత్త రమేష్ ఆధ్వర్యంలో చండీ హోమం, లలిత సహస్రనామ పారాయణము, మహాహారతి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6గంటల నుంచి భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున శంకర్ గుప్త పేర్కొన్నారు.



నిండు కలశాలతో కన్యకాపరమేశ్వరి ఆలయానికి వెళుతున్న భక్తులు

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనాల్సిందే

### కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి

**పాపన్నపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసి పోయిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనాల్సిందే అని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి డిమాండ్‌చేశారు. ఆదివారం మెదక్ డిసిసి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నేతలతో కలిసి మండలంలోని ఎల్లాపూర్, పొడిచన్‌పల్లి, పొడిచన్‌పల్లి తండాలలో రైతులు సాగుచేస్తున్న వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పంట నష్టం వివరాలను పరిశీలించి పెట్టుబడి ఆదారంగా నష్టపరిహారం అందించాలని ప్రభుత్వానికి డిమాండ్‌చేశారు. ప్రతి ఎకరాకు 10వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం రైతులకు అందించి ఆదుకోవాలని సూచించారు. నాలుగేళ్లుగా రైతులు అకాల వర్షాలతో పంటలను నష్టపోయినా ప్రభుత్వం ఆదుకున్న దాఖలాలు లేవని విచారం వ్యక్తం చేశారు. గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ముందే ప్రారంభించి ఉంటే రైతులకు కొంత వరకు నష్టాలు తగ్గేవన్నారు. మెదక్ జిల్లాలో 15వేల ఎకరాల్లో రైతులు వరి పంటలను సాగు చేస్తున్నారని గుర్తు చేశారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తగిసిన ధాన్యాన్ని, మొలకెత్తి ధాన్యాన్ని ఎలాంటి షరతులు విధించకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, డిసిసి అధ్యక్షులు కంఠంగారి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు గోవింద్ నాయక్, ఎంపిటిసి, సర్పంచ్, నాయకులు శ్రీనివాస్; రమేష్‌గౌడ్, సతీష్, శ్రీకాంత్ రెడ్డి, విటలాక్షప్ప, ప్రేమ్‌కుమార్, లక్ష్మి నారాయణ, బాగారెడ్డి, నసీర్, దుర్గేశ్, నర్సింలు, మహేందర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జనార్థన్, రాజు పాల్గొన్నారు.



తడిసిన వరి పంటను పరిశీలిస్తున్న కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి



వర్షానికి తడిసిపోయిన ధాన్యం

## రెజ్లింగ్ చాంపియన్ పోటీలు ప్రారంభం


రెజ్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న జి.జి.వై.ఎఫ్ ఛైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్

బేగంబజార్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: దూల్‌పేట్ మిని స్టేడియంలో నిర్వహిస్తున్న 4వ సుబాస్‌చంద్రబోస్, శివలాల్ మాజీ రెజ్లింగ్ చాంపియన్ పోటీలను గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆలపురుషోత్తం, నిర్వాహకులు పాల్గొన్నారు.

## క్లిష్టమైన వైద్య సేవలు ఉచితంగా నిర్వహించడం అభినందనీయం



మంచినీటి ప్లాంటు ప్రారంభిస్తున్న ప్రభుత్వ విఫ్ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

బేగంబజార్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం కోసం ప్రభుత్వానికి విన్నవిస్తానని ఎమ్మెల్సీ ప్రభుత్వ విఫ్.ఎం.ఎస్.ప్రభాకర్‌రావు అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే పేద రోగులకు క్లిష్టమైన వైద్య సేవలు ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, ఎండి రఫీల అభ్యర్థన మేరకు ఎమ్మెల్సీ ఆసుపత్రిలోని ఓపి భవన్ వద్ద శుద్ధిచేసిన మంచినీటి ఆర్వోప్లాంటును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు సూపరింటెండెంట్, డాక్టర్ త్రివేణి పాల్గొన్నారు.

## కర్ణాటక ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయం

**సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్**


ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేను మర్యాద పూర్వకరంగా కలిసిన కుమార్‌చౌదరియాదవ్

సైఫాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణంగా మద్దతు ఇచ్చి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరియాదవ్ ఆదివారం బెంగుళూరులో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను మర్యాదపూర్వకం గా కలిశారు. ఆయనతోపాటు కర్ణాటక రాష్ట్ర ఇంచార్జ్ లక్ష్మణ్‌యాదవ్ కూడా ఖర్గేను కలిశారు. ఈ సందర్భంగా కుమార్‌చౌదరి మాట్లాడుతూ తాను, తమ పార్టీ ప్రతినిధి బృందం కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం చేస్తున్న ప్రచా రాన్ని వివరించడం జరిగిందన్నారు. తాము ప్రచారం నిర్వహించిన నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. కర్ణాటక ప్రజలు బిజెపికి వ్యతిరేకంగా ఉన్నారని, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాల పోటోలను అడ్డుపెట్టుకుని బిజెపి నాయకులు ఓట్లు అడుగుతున్నారని, కర్ణాటక ప్రజలకు బిజెపి చేసిన అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బిజెపికి ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు.

## కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా వార్షికోత్సవం

తిరుమలగిరి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు 8వ వార్డు పరిధి బొల్లారంలోని కేంద్రీయ విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ వీనా అనీల్ రోటే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రిగేడియర్ జి.సురేశ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో విద్యతో పాటు విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించేలా వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు అన్నిరకాల క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పలు రకాల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బ్రిగేడియర్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలు వురిని ఆకట్టుకున్నాయి. అనంతరం కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ వీనా అనీల్ రోటే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించిన మాదిరిగానే క్రీడలను నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశామని ఆమె తెలిపారు. కేంద్రీయ విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ అర్జిత్ కౌర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### వంశీ రామరాజుకు 'కళా సేవా జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజుకు 'కళా సేవా జీవిత సాఫల్య పురస్కారం'తో సత్కరించి అభినందించే కార్యక్రమం తెలుగు కళాసమితి అధినేత తాతాజీ ఉసిరికల ఆధ్వర్యంలో (ఖతార్, దోహా నగరం)లో జరిగింది. ఖతార్‌లోని భారత రాయబార కార్యాలయంలో రాజకీయ సమాచార వ్యవహారాల ప్రథమ కార్యదర్శి కుర్రీ పద్మ ముఖ్యఅతిథిగా హాజరై రామరాజుకు ఈ పురస్కారాన్ని అందించారు.

## సనత్‌నగర్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు: కాంచనమాల


నూతన సెక్రెటేరియట్‌లో మంత్రి తలసానిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీనియర్ టీఆర్ఎస్ నాయకురాలు చెక్కల కాంచన మాల

బేగంపేట ఏప్రిల్ 30, ప్రభాతవార్త : నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణా రాష్ట్ర సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను సీనియర్ టీఆర్ఎస్ నాయకురాలు చెక్కల కాంచనమాల ముదిరాజ్ మంత్రి తలసాని ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంత్రి తలసాని నాయకత్వంలో సనత్‌నగర్ నియోజకవర్గం లోని ప్రతి డివిజన్‌లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు.రానున్న రోజుల్లో సనత్‌నగర్ నియోజక వర్గాన్ని మంత్రి తలసాని మోడల్ నియోజకవర్గంగా తయారు చేసే దిశగా ముందుకెళుతుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంచనమాల, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చాలి


మట్‌పోర్ట్‌ప్లే గ్రౌండ్‌లో వేసవి శిక్షణా శిబిరాలను ప్రారంభిస్తున్న బ్రిగేడియర్ సోమశంకర్, సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

అడ్డగుట్ట, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చి జాతీయ, అంతర్జాతీయ క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చా లని కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమశంకర్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ మట్‌పోర్ట్ ప్లేగ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ 2023ను సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామకిష్ణ, బోర్డు సిఈఓ డి.మధుకర్ నాయక్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాల్లో విలువైన సమయాన్ని వృధా చేయకుండా కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో తలపెట్టిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, డిప్యూటీ సిఈఓ విజయ్‌కుమార్ బాలన్ నాయర్, బోర్డు ఛీఫ్ ఇంజనీర్ గోపాలక్రిష్ణ దాస్, శానిటరీ సూపరిండెంట్ ఎం.దేవేందర్, ఇంజనీర్లు బాలక్రిష్ణ, ఫణికుమార్,దినేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకుల మహేందర్, పరశరామ్ సౌకత్ అలీ, బిజెపి నాయకులు బాణుక మల్లికార్జున్, బి.ఎన్.శ్రీనివాస్, కే.పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవర్షి నారద జయంతి-ప్రపంచ పాత్రికేయ దినోత్సవం



సభలో ప్రసంగిస్తున్న ప్రఫుల్ల కేత్కర్, క్రాంతిదేవమిత్ర, గోపాలరెడ్డి తదితరులు

నాంపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : పాత్రికేయులు నారద దేవర్షి సూత్రాలను ఆదర్శంగా తీసుకొని సరైన ప్రశ్నలు అడగడం, సరైన వ్యక్తిని అడగడం, సరైన సమయంలో వార్తను ఇవ్వడం నేర్చుకోవాలని సీనియర్ సంపాదకుడు ప్రఫుల్ల కేత్కర్ సూచించారు. సమాచార భారతి తెలంగాణ ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టిసిసిఐ ఆడిటోరియంలో మొట్టమొదటి ఆదర్శనీయ పాత్రికేయుడు దేవర్షి నారద జయంతి, ప్రపంచ పాత్రికేయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లబ్ధప్రతిష్టులైన పలువురు పాత్రికేయుల సన్మాన సత్కారాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రఫుల్ల కేత్కర్ మాట్లాడుతూ నారద మహర్షిని గురించిన అపప్రథ ప్రచారం వల్ల ఆయన లోకకళ్యాణ దృష్టిని గమనించకపోవడం జరిగిందని వాపోయారు. మే 30 1826లో కలకలత్తాలో ప్రారంభమైన ఉద్దండ్ మార్తాండ్ పత్రిక నారద దేవర్షి ముఖచిత్రంతో ప్రచురితమైనదని, నారద దేవర్షి పత్రికారంగ ఆద్యునిగా గుర్తింపబడినా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆయన్ను కనుమరుగుచేశారని ఆవేదన వ్యక్తపరిచారు. నారద జయంతి విశిష్టతను విశిష్ట అతిథి క్రాంతిదేవమిత్ర వివరిస్తూ ఆయన మానవజాతికి ఉపయోగపడే జ్ఞానం అందించే మాధ్యమంగా పనిచేశారని కొనియాడారు. సమాచార భారతి అధ్యక్షుడు డా. జి.గోపాలరెడ్డి సమాచారభారతి ఆవిర్భావం వివరిస్తూ యువపాత్రికేయులకు విలువలతో కూడిన పాత్రికేయతపై తర్ఫీదు ఇవ్వడం, సామాజిక మాధ్యమంలో పనిచేస్తున్న పౌర పాత్రికేలయు సదస్సులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## హిమాయత్‌నగర్‌లో మన్‌కీ బాత్


మన్‌కీబాత్ కార్యక్రమంతో పాలోన్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. డివిజన్‌లోని మొత్తం 14 సెంటర్లలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మహాలక్ష్మీరామన్‌గౌడ్ మాట్లాడుతూ మన్‌కి బాత్‌లో ప్రధాని చెప్పిన విధంగా దేశ ప్రజలందరూ నడుచుకో వాలని, మెరుగైన, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం అందరం పునరంకితం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, జైస్వాల్, జాకీ, సత్యనారయణ, కేశబోయిన శ్రీధర్, మల్లేష్, సందీప్, సంతోష్, ప్రవీణ్, సాయి, వేణుగోపాల్‌యాదవ్, బిందియా, సుజాత, శారద, పూజ, పద్మజ, దేవి, అనిల్, జై, భాను తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందిన నాడే సమాజాభివృద్ధి : జంపనప్రతాప్


1వ వార్డు పెద్దతోకట్టలో కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: మహిళలు సామాజిక, ఆర్థిక,రాజకీయ విద్యా,ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి చెందితేనే సమాజాభివృద్ధి జరుగుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి పెద్ద తోకట్టలోని ఉమా మహేశ్వరీ ఆలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా తమ పిల్లల భవిష్యత్తు కోసం కుట్టుశిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకొని మరి కొందరికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్. ఆసుపత్రి ఎండి నంద కిషోర్,కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభుకుమార్ గౌడ్, స్థానిక మహిళలు వాసంతి, వందన, భాగ్య, లక్ష్మి, యాదమ్మ, బస్తీ అధ్యక్షుడు బాబురావ్, శ్రీనివాస్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం

సైదాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: సంతోష్‌నగర్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పోతులూరి మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి 330వ ఆరాధన మహోత్సవాలను చంపాపేటలో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు మారోజు జంగాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ విశ్వబ్రాహ్మణ సంఘం ఛైర్మన్ లాల్కోట వెంకటాచారి, రాష్ట్ర స్వర్ణకారం సంఘం అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి, కార్పొరేటర్ వంగ మధుసూధన్‌రెడ్డి, మదన్‌మోహన్, వేణుగోపాల్, పద్మనాభాచారి, సతీష్‌చారి, మారోజు వెంకటాచారి, రత్నమాచారి, నాగరాజు చారి తదితరులు పాల్గొన్నారు.

## 28న డాక్టర్ శ్యాముల్ విగ్రహావిష్కరణ

సైఫాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: హోమియోపతిక్ వైద్యానికి విశేషమైన సేవలు అందించిన హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాముల్ వి గ్రహన్ని మే 28వ తేదీన హిమాయత్‌నగర్‌లోని అసోసియేషన్ కార్యాలయం లోగల జూపల్లి బాలమ్మ ఆడిటోరియల్‌లో ఆవిష్కరిస్తామని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.దుర్గాప్రసాద్‌రావు, డాక్టర్ సి.వి.స్వామి, డాక్టర్ వేణుగోపాల్‌గౌరీ తెలిపారు. ఈ మేరకు ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన డాక్టర్ ఎన్.రామయ్య స్మారకోపన్యాసంలో వారు మాట్లాడారు. డాక్టర్ శ్యాముల్ హోమియోపతిక్ వైద్యానికి విశేషమైన ప్రాచుర్యాన్ని కల్పించారని, పేదలకు వైద్య సేవలు అందించారని కొనియాడారు. అసోసియేషన్‌ను ఏర్పాటు చేసిన శ్యాముల్ అనేక ఉచిత హోమియో వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేశారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## తెలంగాణ సచివాలయం చరిత్రలో నిలిచి ఉంటుంది

**తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ (సియుసిపిఏ)**


ప్రసంగిస్తున్న తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: భారతదేశమే గర్వించదగ్గ విధంగా నిర్మించిన తెలంగాణ సచివాలయం చరిత్రలో నలిచిపోతుందని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్(సియుసిపిఏ) ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ అన్నారు. ఆదివారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు బిషప్ కె.తిమోతి, ఉపాధ్యక్షుడు రెవరెండ్ పి.మెన్నో జోయల్, ఎం,పురుషోత్తమ్, బినోనీ రిచర్డ్, జయకుమార్, విల్సన్, హేమలత, షాలినితో కలిసి సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో సిఎం కెసిఆర్‌కు ఆయన పాలనకు అండగా ఉండాలని బిషప్‌లు, పాస్టర్లు తమతమ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నూతన సచివాలయానికి డాక్టర్ అంబేద్కర్ నామకరణం చేసి, అన్ని హంగులతో నిర్మించి సిఎం కెసిఆర్ ప్రారంభించడం చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని అన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అందరికి అందుబాటుటులో ఉండే విధంగా వినూత్న హంగులతో నిర్మించడం ఎంతో సాహసోపేత నిర్ణయమన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయం చరిత్రలో నిలిచి ఉంటుందన్నారు. తెలంగాణ ఖ్యాతిని సచివాలయం నలుదిశలా ప్రసరించడం తథ్యమని, దేశానికే ఈ పరిపాలనా భవనం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర స్థాయి పాలనా యంత్రాంగం యావత్తు ఒకే చోట లభించేలా అన్ని వసతులతో భవనాన్ని నిర్మించిన గొప్ప వ్యక్తి సిఎం కెసిఆర్ అని అన్నారు. సచివాలయం అద్భుత కట్టడాలకు నిలయంగా ఉందని అన్నారు.

## ఎల్‌బినగర్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా ముద్ద కల్యాణ్

సైదాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: ఎల్‌బినగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా ముద్ద కళ్యాణ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ చేపట్టే అన్ని కార్యక్రమాలను ఎల్‌బినగర్‌లో విజయవంతం చేయడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకునేలా చూస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారాస నాయకులు నల్ల రఘుమారెడ్డి, చందు, జగన్, నరేందర్, దుబేర్, అస్పాక్, సునీల్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి మహోత్సవం


కర్మన్‌ఘాట్‌లో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సైదాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: కర్మన్‌ఘాట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లింగోజిగూడ పటేల్ భవన్‌లో ఆదివారం ఉదయం గణపతి పూజ, అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి నిర్వహించారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగబండి రాములు గుప్తా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంత రవి గుప్తా, ప్రధాన కార్యదర్శి ఆకుల రమాకాంత్ గుప్తా, కోశాధికారి లింగేష్ గుప్తా, గౌరవ అధ్యక్షుడు బిల్లకంటి కిరణ్ కుమార్ గుప్తా, నారాయణ, నగేష్, బిజ్జల శ్రీను, సురేష్, ఆకుల సంతోష్, కిరణ్‌కుమార్, వినయ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి


మన్‌కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు చేతన్ సూరి తదితరులు

చార్మినార్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చార్మినార్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు చేతన్ సూరి అన్నారు.రాంబక్షబండలోని ఇంద్ర సూరి కుంజ్‌లో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ 100 ఎపిసోడ్ మన్‌కీ బాత్ కార్యక్రమం జరిగింది.స్క్రీన్ ద్వారా ప్రధానమంత్రి సందేశాన్ని బిజెపి నాయకులు విన్నారు. ఈ సందర్భంగా చేతన్ సూరి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిరంతరం దేశాభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. పాతబస్తీకి చెందిన బిజెపి నాయకులు పెంటప్ప, దేవిసింగ్,మహిళా మోర్చ నాయకురాలు శైలజ,విహెచ్‌పి ప్రతినిధి ముకేష్ యాదవ్‌లు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

### వైభవంగా వాసవి మాత జయంతి

సరూర్‌నగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: బడంగ్‌పేట్‌లో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బాలాపూర్, బడంగ్‌పేట్ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఉత్సవాలను కనుల పండువగా నిర్వహించి వాసవి మాతకు అభిషేకాలు, కుంకుమార్చనలు జరిపారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తేరేటిపల్లి శ్రీనివాస్‌గుప్త, నాళ్ళ శ్రీనివాస్ గుప్త, తోనుపునూరి శ్రీనివాస్ గుప్త, పచ్చి పులుసు శ్రీరామచంద్రమూర్తి గుప్త, ఇరివింటి సురేష్‌గుప్త, మంచన లక్ష్మీ, ప్రేమ్‌కుమార్ గుప్తలతో పాటు వందలాది మంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా వీర బ్రహ్మేంద్ర స్వామి జీవ సమాధి ఆరాధనోత్సవాలు

సరూర్‌నగర్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివనారాయణపురంలో ఆదివారం శ్రీ గాయత్రీ విశ్వకర్మ స్వరూపులైన శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 330 జీవ సమాధి ఆరాధనోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో హోమం నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, పసునూరి బిక్షపతిచారి, భీమ్‌రాజ్‌లతో పాటు పల్లె జంగయ్యగౌడ్, సుంకోజు కృష్ణమాచారి, బాలాచారి, రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

సైదాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: చంపాపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవా న్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, కుంకుమార్చన, అమ్మవారికి అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ వంగ మధుసూధన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు సుందరయ్య అన్నప్రసాద వితరణ చేశారు. సోమ వెంకటేష్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊరె రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బచ్చు మహేష్ గుప్తా పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలను దశ దిశలా చాటి చెప్పాల్సిన అవసరం ఉంది

**బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ**

చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: అమరుల ఆశయాలను దశ దిశలా చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అన్నారు. ప్రజాస్వామ్య కళాకారుల వేదిక ఆధ్వర్యంలో 'ఉద్యమ అమర కళాకారుల సంస్మరణ సభ' ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో గజ్వేల్ యాదగిరి, డాక్టర్ ఎ.యాదగిరి, దోలక్‌యాదగిరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ గాయనీ విమలక్క, పాత్రికేయుడు పాశం యాదగిరి, మాస్టార్జీ, మాభూమి భూపాల్, కవి, రచయిత ఇంద్రవెల్లిరమేశ్, అంబేద్కర్, పూలే యువజన సంఘం నేత బండి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామిక కళాకారల వేదిక పుటుస్టక నేపథ్యం ఇది అని, ఈ వేదిక కఠినమైౖ ప్రయాణానికి ఇది రెండో అడుగు అని అన్నారు. ప్రజా ఉద్యమాలను అణగదొక్కే క్రమంలో పాలకులు కఠినంగా వ్యవహరిస్తూ ఆట, పాట, మాట బంద్ చేసే కుట్రకు పాల్పడ్డారని, అయినా వెనుకాడని కళాకారులు సామాజిక సమస్యలపై, విష సంస్కృతిపై గళమెత్తుతూనే ఉన్నారని అన్నారు.

## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

**తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ**

సైఫాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త: రాష్ట్రంలో చారిత్రాత్మకమైన కట్టడాలను నిర్మిస్తున్న సిఎం కెసిఆర్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా గురుకులాలకు సొంత భవనాలను ఎందుకు నిర్మించడం లేదని తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ ప్రశ్నించారు. చారిత్రాత్మకంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం, యాదగిరిగుట్ట నర్సింహ్మస్వామి దేవాలయం యాదాద్రి, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన సిఎం విద్యార్థుల విషయం పట్టించుకోకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, సొంత భవనాలు నిర్మించాలని, పలు మార్లు సిఎంకు, అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. కాని ఎవరు పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా సిఎం జోక్యం చేసుకుని గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యావత్ బిసి విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతారని రామకృష్ణ హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి విద్యార్థి నాయకులు కట్టా హరీష్, చరణ్‌సాయి, నాగరాజు, యాదగిరి, వంశీ, రాజు, చరణ్, ప్రకాష్, వినోద్, చందు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేత ప్రదీప్

**కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**


గండిపేట మండలం వట్టినాగులపల్లికి చెందిన బిఆర్ఎస్ నేత ప్రదీప్ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన దృశ్యం

నార్సింగి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త : గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత, మాజీ వార్డు సభ్యులు ప్రదీప్ తన 300.మంది అనుచరగణంతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నాయకత్వంలో ప్రదీప్ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రదీప్‌కు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అధికార బీఆర్ఎస్ అవినీతి అంతటిని వెలికి తీసి, దోచుకున్న సొమ్మును పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతులను పోలీసుల ద్వారా సీఎం కేసీఆర్ అణిచివేయిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ ఒంటెద్దు పోకడలు నచ్చక వేలాది మంది యువత బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి వస్తున్నారని తెలిపారు. యువతరానికి కాంగ్రెస్‌లో మంచి భవిష్యత్తు ఉంటుందని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు. అనంతరం ప్రదీప్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి అధికార బీఆర్ఎస్ పార్టీలో ఉన్నా మా గ్రామ సమస్యలను ఎన్నిమార్లు చైర్మన్, ఎమ్మెల్యే, ఎంపిల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదన్నారు. పార్టీ పటిష్టత కోసం అహర్నిషలు కష్టపడ్డ మాకే విలువ లేకుంటే, మమ్ములను నమ్ముకొని ఉన్న ప్రజల సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారం చేయించలేక పోతే ఎలా అని పార్టీని వీడినట్లు స్పష్టం చేశారు. నిరంతరం పేదల సమస్యలపై పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్న భరోసా రేవంతర్‌రెడ్డి ద్వారా లభించిందని ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కె.అశోక్ యాదవ్, సీనియర్ నేతలు గండయ్య, కృష్ణ(కిషన్), శ్రీనివాస్‌గౌడ్, నరేందర్, స్వామిదాస్, యాదయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్‌లో ఉచిత వైద్య శిబిరం

నేరెడ్‌మెట్ ఏప్రిల్ 30 ప్రభాతవార్త: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దెల వెంకన్నగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం సురక్ష ఆసుపత్రి ఆధ్వర్యంలో శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం భవనంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. బీ.పి, షుగర్, థైరాయిడ్ తదితర సమస్యలపై ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించారు. ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు తమ ఉద్యోగంలో పడి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని తెలిపారు. నెలకు ఒక్కసారైనా ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు తప్పకుండా నిర్వహించుకోవాలని తెలిపారు.



మన్‌కీబాత్ వీక్షిస్తున్న బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు

**హుస్నాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన్ కీ బాత్ 100వ కార్యక్రమం ఆదివారం నిర్వహించగా బిజెపి నాయకులు,మాజీ హౌజ్‌హెడ్ మాజీ చైర్మెన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డిలు పట్టణ కేంద్రంలో ఆ పార్టీ కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణుయాదవ్, మహిళా మోర్చ మండల ప్రధాన కార్యదర్శి తోట స్వరూపల నివాసంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, అధికార ప్రతినిధి గుత్తికొండ విద్యాసాగర్, నాయకులు రాంప్రసాద్,వెంకటేష్,ఆశాడపు శ్రీనివాస్, రాజు, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

**డిడబ్ల్యూజేఎస్ జిల్లా అధ్యక్షుడు జంగం రాజలింగం**

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక స్థానాన్ని పొందిందని డిడబ్ల్యూజేఎస్ జిల్లా అధ్యక్షులు జ ంగం రాజలింగం అన్నారు. ఆదివారం రాష్ట్ర రాజధాని హైదారాబాద్‌లో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ నామకరణం చేస్తూ ప్రారంభించడం పట్ల అయన హర్షం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు అవరణలో గల డాక్టర్ బి.అర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణలో సిఎం కెసిఅర్ చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిని చేరు తున్నాయని తెలిపారు. దళితుల సంక్షేమం కోసం సిఎం కెసిఅర్ ప్రవేశ పెట్టిన దళితబంధు పథకం దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపుతుంద న్నారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినట్లే ఢిల్లీలో నిర్మించబోయే నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలన్నారు. నోట్లపైన నాణేల పైన అంబేద్కర్ చిత్రపటాలను ముద్రించాలన్నారు. సచివాలయం అవరణలో 125 అడుగుల అ ంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించడంతో పాటు సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన సిఎం కెసిఅర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిడబ్ల్యూజేఎస్ ప్రతినిధులు మంద జనార్ధన్, మన్నె వెంకట్, సిద్దంకి రమేష్, ఎడ్ల ప్రవీణ్‌కుమార్, చంద్లాపురం కనకయ్య, దండు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెలు అందజేత

**రాయపోల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు అండగా ఉంటానని బీఆర్ఎస్ నేత పాల రామగౌడ్ అన్నారు. రాయపోల్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన పేద కుటుంబం దమ్ము రాజవ్వ, రాజు దంపతుల కుమార్తె శ్రావణి వివాహానికి పాల రామగౌడ్ ఆదివారం పుస్తెలు, మెట్టెలను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో నాయ కులు రాజేశ్వర్‌రెడ్డి, కుంతీ బాల నర్సయ్య, మాజీ సర్పంచ్ బందారం మల్లేశం, సంతోష్, రాజయ్య, రాజు బాబు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ పోయిన వెంటనే ఫిర్యాదు చేయాలి : ఎస్ఐ



మొబైల్ ఫోన్‌ను అందజేస్తున్న ఎస్ఐ ప్రవీణ్‌రాజ్

**బెజ్జంకి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మొబైల్ పోయిన లేక దొంగిలించ బడిన వెంటనే బాధితులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేయాలని ఎస్ఐ ప్రవీణ్ రాజ్ ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని పలువురు వ్యక్తు లకు చెందిన మొబైల్ ఫోన్లు పోయాయని ఫిర్యాదుచేయగా పోలీసుశాఖ నూతనంగా ప్రారంభించిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి ఆదివారం బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబీకులకు పరామర్శ

**కోహెడ, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైసంపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల సుమలత గత కొద్ది రోజుల క్రితం అత్మహత్య చేసుకోవడంతో బాధిత కుటుంబీకులను ఆదివారం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్‌రెడ్డి పరామర్శించి ఓదారా ్చరు. అనంతరం మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబీకులు అధైర్యపడ్డొదని అండగా ఉంటామన్నారు. పిల్లల చదువుల కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు. అయన వెంట సంపత్, నరేందర్‌రెడ్డి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ప్రోద్భలంతోనే మూడోసారి పదవి చేపట్టా

**మమ్మద్‌నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి**

**కౌడిపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న బాన్సు వాడ గోవర్ధన్‌రెడ్డి

తనకు పదవులపైన ఏ మాత్రం ఆశలేదని కేవలం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ప్రోత్బలంతోనే మమ్మద్‌నగర్ సొసైటీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి అభివృద్ధికి కృషి చేస్తున్నా నని సొసైటీ చైర్మన్ బాన్సు వాడ గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన స్థానిక విలేకరులతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎమ్మెల్యే చేతులమీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తర్వాత రైతులతో స్నేహ పూర్వకంగా చర్చలు జరుపుతుంటే నాపై తప్పుడు ఆరోపణలతో కొన్ని పత్రికల్లో రావడం చాలా బాధా కరంగా ఉందని ఆయన అన్నారు. సమాజానికి మేలు చేసే మంచి నాయకులను కాపాడుకోవాల్సి న గురుతర బాధ్యత మీడియాకే ఉందని ఆయన చెప్పారు. పత్రిక మిత్రులు సమాజంలో జరిగే నిజాన్ని నిర్భయంగా రాయడం ద్వారా అమాయక ప్రజానీకం మేల్కొంటుందని ఆయన అన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేయడం కాకుండా ఆధారాలతో సహా రుజువు చేస్తే ఆస్తులు అమ్మి అయినా డబ్బులు చెల్లించి తీరుతానని ఆయన శప థం చేశారు. ఎవరైనా సరై తనపై అవినీతి ఆరో పణలతో కథనాలు రాయాలనుకుంటే తప్పకుండా ఆధారాలతోపాటు తన వివరణ తీసుకుని రాయా లని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు సొసైటీ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, దుర్గయ్య గౌడ్, నవీన్ కుమార్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**నందిగామ ఏప్రిల్30,ప్రభాతవార్త :** నందిగామ మండలం మేకగూడ గ్రామపంచాయతీ పరిధిలోని సంఘిగూడలో ఆదివారం జిపి నిధుల తో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పాండురం గారెడ్డి ప్రారంభించారు.వార్డు సభ్యులు సూక్యానాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడారు... మేకగూ డ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తండాలను ,సంఘిగూడల్లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామ న్నారు.



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి

## మోడీ మన్‌కీ బాత్‌ను వీక్షించిన ఎంపీపీ

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 30, ప్రభాత వార్త:** మండలంలోని అవుశాపూర్ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ 100 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరై కార్యకర్తలతో కలిసి వీక్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రధాన మంత్రి రేడియో ద్వారా ప్రజలతో సం భాషిస్తూ వారిని దేశాభివృద్ధిలో భాగస్వామ్యులను చేస్తున్నాడని అన్నారు. రాజకీయా లకు అతీతంగా సామాన్యులతో మాట్లాడి వారికి స్ఫూర్తినిచ్చే విషయాలను వెల్లడిస్తూ దేశ పౌరులను ప్రభావితం చేస్తున్నాడని అన్నారు. ఎంపీపీతో పాటు శక్తి కేంద్రం ఇంచార్జీ సందీప్, బూత్ అధ్యక్షుడు భాను యాదవ్, నాయకులు సాయిలు, రాజా రామోజీ, మాజీ ఎంపీటీసీ వై. లక్ష్మారెడ్డి, వై. మశ్చేందర్ రెడ్డి, వై. సదానందా రెడ్డి, నర్సింహ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, మచ్చ శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌కు చెందిన లబ్దిదారుకు సిఎం ఆర్‌ఎఫ్ చెక్కును ప్రజాప్రతినిధులు అందజేశారు. 1 వవార్డు కొండాపూర్‌కు చెందిన ఎన్.దివ్యరాణి కూతురు శ్వాసకోశ వ్యాధితో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. వైద్యచికిత్స బిల్లు అధికం కావడం తో ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు మం త్రి మ ల్లారెడ్డి సహకారంతో సీఎం ఆర్‌ఎఫ్ నుంచి రూ.25,000లు మంజూరు కావడంతో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో దివ్యరాణికి అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, అంజనే యులు, కోఆప్షన్ సభ్యులు శౌకత్‌మియా, మాజీ ఎంపిటిసి గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి ఆర్థికసాయం



చౌదరిగూడలో మృతుల కుటుంబాలకు ఆర్థికసాయ ం అందజేస్తున్న సర్పంచ్ రమాదేవి, నాయకులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** చౌదరిగూడలో అనారోగ్యంతో మృతిచెందిన ముగ్గురు కుటుంబాలకు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి ఆర్థికసాయం అందించారు. చౌదరిగూడకు చెందిన చిందం లక్ష్మమ్మ, ఏనూతల శోభ, వెంకటాద్రిటౌన్‌షిప్ హరిసాయినగర్‌కు చెందిన శ్యామలలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈమేరకు మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా వచ్చిన ఆర్థికసాయాన్ని సర్పంచ్ బైరు రమాదేవితో పాటు నాయకులు వెళ్లి మూడు కుటుంబాలకు అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5,000ల చొప్పున మొత్తం రూ.15,000లు మృతుల కుటుంబసభ్యులకు అందించి పరామర్శించారు. వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, మంద స్వామిదాస్, కోఆప్షన్‌సభ్యులు అల్వాల వెంకటేశ్, గ్రామబీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్, నాయకులు కృష్ణయాదవ్, ప్రమోద్‌కుమార్, సత్య, మల్లారెడ్డి ట్రస్టు ప్రతినిధి వేణుగోవిందుడు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులుగా లక్ష్మణ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా కటిక ం లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈమేరకు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ పుటం పురుషోత్తంరావు ఆయన నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామానికి చెందిన లక్ష్మణ్ మున్నూ రుకాపు కులస్తుల సమస్యలపై చురుకుగా పనిచేస్తుండటంతో ఆయనకు మండల బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈసందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తనను సంఘం మండల అధ్యక్ష పదవిలో నియమించినందుకు రాష్ట్ర కన్వీనర్ పురుషోత్తం కు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం నాయకులందరితో సమన్వయంతో పని చేస్తూ హక్కుల సాధనకు, సంఘ బతోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కొర్రెముల మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు, నాయకులు ఆకుల మురళీ, కృష్ణ, సంతోష్, శేఖర్, అచ్చుత్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు మరింత దగ్గరగా ఎంపీ

**మండలంలో ఎంపీ, క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం**

**ప్రజల వద్దకే నేను అనే ఉద్దేశంతో ఆ కార్యాక్రమం**



సతీమణితో పూజలు చేస్తున్న ఎంపి రంజిత్‌రెడ్డి

**మొయినాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** చేవెళ్ల నియోజకర్గ ప్రజలకు మరింత దగ్గరగా చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, అందుబాటులో ఉండబోతున్నారు, మొయి నాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామ రెవెన్యూలో నూనత క్యాంప్ కార్యాలయం ఏర్పాటుచేసి ఆదివారం ఓ మంచి ముహూర్తంలో డా.రంజిత్ రెడ్డి సతిమణి తో పాటు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజల కు త్వరలో మరో నూతన ఎంపీ క్యాంప్ కార్యాలయం అందుబాటులోకి వస్తుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డా. గడ్డం రంజిత్ రెడ్డి తెలిపారు, ఈ మేరకు మొయినాబాద్‌లో నూతనంగా నిర్మి స్తున్న ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఆయన సతిమణి సీతారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, చవెళ్ల నియోజకవర్గ ప్రజలు రోజు తనను కలవడానికి హైద్రాబాద్‌లోని తన ఆఫీస్‌తో పాటు, మరింత అందుబాటులో ఉండడానికి, ప్రజల కు దెగ్గరగా ఉండే ఉద్దేశంతో ఈ నూతన కార్యాలయం క్యాంప్ త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు, ప్రతి ఒక్కరు హైద్రాబాద్‌లోని నా క్యాంప్ కార్యాల యానికి రావాలంటే చాల సమయం పడుతుందని, ప్రజలను నన్ను కలువాలంటే పెందలకడిన లేచి రావాల్సిన పరిస్థితి ఉందని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు దెగ్గరగా ఉండి, నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రజల వద్దకే పాలన అనే సిద్దాంతంతో ఈ క్యాంప్ కార్యాలయం ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు, త్వరలోనే క్యాంప్ కార్యాలయం అందుబాటులోని వస్తుందని, ప్రజలకు అందుబాటులోకి రాగనే ప్రతి ఒక్కరికి నియోజకవర్గ ప్రజలకు అందరికి తెలియజే స్తానన్నారు.

## డిజిటల్ కార్యక్రమం మాన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ లైవ్

**షాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**

భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ మన దేశ ప్రజలతో మమేకమై చర్చించే ఏకైక డిజిటల్ కార్యక్రమం మాన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ లైవ్ కార్యక్రమంలో షాబాద్ దళిత బస్తీలో ప్రజలతో మమేకమై వీక్షించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట ్ర నాయకులు తులసి విజయ్‌కుమార్,మండల అధ్యక్షులు కిరణ్‌కుమార్, పోలింగ్ బూత్ అధ్యక్షులు జక్కని శేఖర్, లంబడి నరేష్, విజయ్‌కుమార్, మల్కాపురం విజయ్, నాయకులు శివకుమార్, చేగూరి ఆనంద్‌లు పాల్గొన్నారు.



ప్రధానమంత్రి నరేంద్రమోడి మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు మారుతీ కిరణ్ బూనేటి,మండల పార్టీ అధ్యక్షులు అనీల్ తదితరులు

## పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

**బిజెపి రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు మారుతీకిరణ్ బూనేటి**

**పూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆపార్టీ రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్య క్షుడు మారుతీకిరణ్ బూనేటి పిలుపు నిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్‌కీబాత్ 100వ భాగాన్ని ఆదివారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోము ల్ గ్రామ ప్రధాన కూడలిలో స్క్రీన్‌పై పార్టీ కార్యకర్తలతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి గ్రామాభివృద్ధికోసం కేంద్రం నిధులను కేటాయించిందని వివరించారు.ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేవిధంగా కృషి చేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయఢంకా మ్రోగిం చడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం గ్రామ శివారులో ఉన్న గండ్లె మైసమ్మ దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో బిజెపి మండల పార్టీ అద్యక్షుడు జాజుల అనీల్ ముదిరాజ్,జిల్లా నాయకు లు రవీందర్,బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు మనోహర్‌గౌడ్,రాజేష్‌గౌడ్,అంజనేయులు,మండల పార్టీ నాయకులు రాఘవేం దర్‌గౌడ్,శేఖర్,రాజు,శివశంకర్,రాఘవేందర్,శ్రీను,అనీల్‌కుమార్,శ్రీనివాస్,నర్సిం లు ,గోవర్ధన్,రమేష్,శ్రీకాంత్,ఆయా గ్రామాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో విద్యను అభ్యసించేందుకే వేసవి పఠన శిబిరం



ప్రాథమిక పాఠశాలలో వేసవి పఠన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు

**పూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** వేసవి పఠన శిభిరం ద్వారా విద్యార్థులు వేసవిలో విద్యను అభ్యసించేందుకు వీలు కలుగుతుందని ప్రధానోపాధ్యాయులు మధు పేర్కొన్నారు.ఆదివారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు ప్రాథమిక పాఠశాలలో వేసవి పఠన శిభిరం (సమ్మర్ క్యాంప్)ను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా విద్యాభ్యాసనపై దృష్టిని మళ్లించేదుకు ఉపాధ్యాయుల చొరవ,పిల్లల తల్లిదండ్రుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఎస్ఎంసి చైర్మన్ సత్యనారాయణ, గ్రామ పెద్దలు అబ్జల్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కడ్మూరులో పాముకాటుకు గురై వ్యక్తి మృతి

**పూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** పొలంలో పనిచేస్తుండగా ఓవ్యక్తి పాముకా టుకు గురై మృతిచెందిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామానికి చెందిన కొమరబండ మొగులయ్య (59)అనే వ్యక్తి శనివారం మధ్యాహ్నం తన సొంత పొలంలో జొన్న పంట కోస్తుండగా ప్రమాదావశత్తు పాము కాటుకు గురైయ్యాడు.ఈ విషయాన్ని గమనించిన మొగులయ్య కుటుం బీకులు, స్థానికులతో కలిసి చికిత్స నిమిత్తం వికారాబాద్‌లోని ఆసుపత్రికి తరళిం చారు. అక్కడ చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి మృతిచెందాడు.దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కడ్తాల్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలో నీలాల శేఖర్ భార్య అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు తాటిపర్తి ఈశ్వర్‌యాదవ్ వారి కుటుం బానికి ప్రగాడ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గతకొన్ని రోజులక్రితం చనిపోయిన ముస్లిం సోదరుడు అమడెల్లి కుటుంబానికి క్వింటాల్ బియ్యం తనవంతు సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు కెఎంగౌడ్, రామకృష్ణ, మహేష్, శ్రీశైలం, గిరి, స్థానిక రజకసంఘం సభ్యులు జగన్, తిరుపతయ్య, వెంకటేష్ పవన్ పాల్గొన్నారు.

## ఘనంగా వాసి కన్యకా పరమేశ్వరిదేవి జయంతి వేడుకలు

**కడ్తాల్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి అని జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గంప శ్రీనివాస్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్, కడ్తాల్ మండల ఆర్యవైశ్య సంం అధ్యక్షులు గంప వెంకటేష్‌గుప్తా అన్నారు. కడ్తాల్ పట్టణ కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షులు వాసుదేవగుప్తా సత్యనారాయణ, ఎఎంసి డైరెక్టర్ శ్రీనివాస్‌గుప్తా, ఉపాధ్య క్షులు బికుమాండ్ల రాంచంద్రగుప్తా, యువజన సంఘం అధ్యక్షులు వీరేంద్రగుప్తా, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు రవిగుప్తా, వీరేష్,వంశీ, అరుణ్,చరణ్, రానుం తల సర్పంచ్ సోనాశ్రీను తదితరులు పాల్గొన్నారు.



శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి వేడుకలు పాల్గొన్న గంప వెంకటేష్, గంపశ్రీను



ఎన్నికైన బృందావన్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు

## బృందావన్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా డాక్టర్ రామకృష్ణ**

**శంషాబాద్ ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** శంషాబాద్ పట్టణంలోని బృందావన్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆది వారం ఎన్నుకున్నారు.సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా డాక్టర్ రామ కృష్ణారావు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, ఉపా ధ్యక్షుడిగా రవి కుమార్,కోశాధికారిగా రవిచంద్ర,ఉప కార్యదర్శిగా వినయ్, సలహాదరుగా పార్థసారథి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జ్ఞానేశ్వర్ అరుణ్ కుమార్, దేవేందర్, సత్యనారాయణ ఆంజనేయులు,కోర్ కమిటీ సభ్యులుగా సాయి కుమార్,రమేష్, కోటేష్, శ్రావణ్ కుమార్,చంద్రశేఖర్,ఎన్నికయ్యారు.

## అవుశాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా షేక్ సల్మాన్ ఖాన్

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని అవుశాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా షేక్ సల్మాన్ ఖాన్‌ను నియమి స్తూ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేశ్ ఉత్తర్వులు జారీచేసి నట్లు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న మేడబోయిన జంగయ్య ముదిరాజ్‌ను తొలగించి షేక్ సల్మాన్ ఖాన్‌ను నియమిం చినట్లు పేర్కొన్నారు. నియమాకపు పత్రాన్ని గ్రామ కాంగ్రెస్ నా యకుల సమక్షంలో నూతన అధ్యక్షుడిగా ఎంపిక చేయబడిన షేక్ సల్మాన్‌ఖాన్‌కు మండల పార్టీ అధ్యక్షుడు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండల నాయకుడు కంచర్ల వెంకట్ రెడ్డి, నాయకు లు మదార్, కాసుల వెంకటేశ్ గౌడ్ తదితరులున్నారు.

## టెక్నాలజీని సమాజ శ్రేయస్సుకు వినియోగించాలి




మాట్లాడుతున్న ఇన్ఫోసిస్ అసోసియేట్ వైస్‌ప్రెసిడెంట్ జగదాంబ

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మారుతున్న టెక్నాలజీకి అనుగుణ ంగా విద్యార్థులు నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఇన్ఫోసిస్ సహాయ ఉపాధ్యక్షురాలు జగదాంబ అన్నారు. ఘట్‌కే సర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి సమీకృత అటనామస్ కళాశాలలో జరిగిన జాతీయస్థాయి హ్యాకథాన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఐఐఐసీ, ఐసీ సౌజన్యంతో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ ప్రాధాన్యతను వివరిం చారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆర్ఆర్ఎస్ సొల్యూషన్స్ జనరల్ మేనేజర్ టి.దీరజ్‌రెడ్డి, ఈఏఐఈఎస్‌బి డైరెక్టర్ ఎం.విజయ్‌కుమా ర్‌రెడ్డిలు హజరై మాట్లాడారు. విద్యార్థులకు దేశంతో పాటు ప్రపం చంలో అందుతున్న వివిధ రకాల అవకాశాలను తెలియజేశారు. ఈసదస్సులో భాగంగా విద్యార్థులకు రిచ్‌వెబ్‌డవలప్‌మెంట్‌పై పోటీ హ్యాకథాన్ నిర్వహించగా 150 మంది వివిధ కళాశాలలకు చెంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా విజేతలకు కళాశాల వైస్‌చైర్మన్ నల్ల ప్రశాంత్‌రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. హ్యాకథాన్ కన్వీనర్ జనార్ధనరాజు, కోకన్వీనర్ రామేశ్వరయ్య, రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో రేకుల ఇల్లు దగ్ధం



దగ్ధమైన ఇల్లు

**మేడ్చల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రావల్‌కోల్‌లో షార్ట్ సర్క్యూట్‌తో రేకుల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు తల్లారి బిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారి ఉదయం తన కూతురి ఇంటికి వెళ్లగా 8 గంటల ప్రాంతంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ మంటల్లో నూతన ఇంటి నిర్మాణం కోసం దాచిన సుమారుగా 15 లక్షల రూపాయలవరకు నగదు, బీరువా లో దాచుకున్న బంగారం, వెండి దగ్ధమైనట్లు ఆయన తెలి యజేశా రు. కాగా సంఘటన స్థలాన్నికి పోలీసులు చేసుకుని వివరాలు సేకరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమావేశమైన పూర్వ విద్యార్థులు.

**బొంరాస్‌పేట్,ఏప్రిల్30,ప్రభాతవార్త :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాకీంపేట్‌లో 2001-02వ సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. పాఠశాలలో 21సంవత్సరాల క్రిందట కలిసి చదువుకున్న తమ స్నేహితులను కలవడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు.ఒక్కరిని ఒక్కరు అప్యయంగా పలుకరించుకోని చదువుతున్న సమయంలో చేసిన అల్లరి తదితర విషయాలను గుర్తుచేసుకుంటూ వారి జీవిత విశేషాలను పంచుకున్నారు.తమ స్నేహితులకు ఎలాంటి అపద వచ్చిన అందరం కలిసికట్టుగా ఉండి అపదలో ఉన్న వారిని ఆదుకుంటామని తెలిపారు.మకీంపేట్లట 10వ తరగతి పూర్తిచేసుకోని ఉన్నత చదువులు చదివి వేరువేరు ప్రాంతాల్లో వివిధ రంగాలలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలలో పాటు స్వయం ఉపాధి పనులు చేసుకుంటు జీవనం సాగిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌గౌడ్,రాఘవేందర్ యాదవ్, శ్రీనివాస్,రవీందర్‌యాదవ్, సాయిలు, దామోదర్‌రెడ్డి, సామ్యానా యక్, ప్రభాకర్,వెంకటేష్,పెంటయ్య, శేఖర్ పాల్గొన్నారు.



ఆరాధన మహోత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేత నీలం మధు

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

**రామచంద్రాపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణ పరిధిలోని న్యూఎంఐజీ విద్యుత్‌నగర్ కాలనీలో ఆదివారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 330వ ఆరాధన మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ హాజరై బ్రహ్మేంద్ర స్వామిచిత్ర పటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కాలజ్ఞానాన్ని బోధించిన మహాయోగి వీర బ్రహ్మేంద్రస్వామి అన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు విశ్వకర్మ సంఘం చైర్మన్ కృష్ణమూర్తి చారి, అధ్యక్షులు రవిచారి, ఉపాధ్యక్షులు మధుచారి, శివకుమార్‌చారి, బ్రహ్మచారి, బిక్షమాచారి, వీరేశలింగం చారి, గోపాల్‌చారి, శ్రీనివాస్ చారి, గణేష్, కృష్ణమాచారి, రాజేష్‌చారి, ఎన్ఎంఆర్ యువసేన బాధ్యులు పాల్గొన్నారు.

## కొల్చారంలో మన కీ బాత్ వీక్షణ



మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి శ్రేణులు

**కొల్చారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం శక్తి కేంద్రం ఇంచార్జి దొంకెన మల్లేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సిరిమామిడి కామేశ్వర్‌చారి గృహంలో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని టెలివిజన్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ ప్రధాన మోది ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పాల్వంచ రాజేందర్‌గౌడ్, మెదక్ జిల్లా ఐటి కో-కన్వీనర్ చౌరిగారి భాస్కర్, కొల్చారం 50,బ51,052 భూత్‌ల అధ్యక్షులు దొంకెన స్వామి ముదిరాజ్, తమ్మలి సంతోష్ కుమార్, తిమ్మన్న గారి అనిల్‌కుమార్, నాయకులు సార భూమేష్ ముదిరాజ్, పాల్వంచ చక్రధర్ గౌడ్, సిరిమామిడి విశ్వేశ్వర చారి, పాల్వంచ దుర్గా ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు షురూ



తడ్కల్‌లో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన దృశ్యం

**కంగ్టి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తడ్కల్ నుంచి ఎడ్ల రేగడి తండా, సర్దార్ తండాల గుండా బోర్గి గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు 2 కోట్ల 13 లక్షల రూపాయలను మంజూరు చేయగా నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంత్రి హరీష్‌రావుతో కలిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. ఆదివారం సర్పంచ్ ఎన్ బళిరాం, సర్దార్ తండా సర్పంచ్ సోరియా బాయి తనయుడు బిఆర్ఎస్ నాయకులు రాజేందర్‌లు మరో మారు పూజా కార్యక్రమాలు నిర్వహించిన రోడ్డు పనులను ప్రారంబించారు.

## ఆలయ నిర్మాణానికి బిజెపి నేత విరాళం



ఆలయ నిర్మాణానికి విరాళం అందచేస్తున్న బిజెపి నేత రఘువీరరెడ్డి

**కొల్చారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని కొంగోడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి భారతీయ జనతా పార్టీ నాయకులు రఘువీరరెడ్డి రూ. 20 వేల విరాళంగా అందచేశారు. ఆదివారం ఆలయానికి చేరుకున్న బిజెపి నేత ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు విరాళం అందచేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్, వెల్మకన్నె సర్పంచ్ భాజీపేట రాజేందర్, నాయకులు ఎన్నారం యాదగిరి, కొంగోడు బూత్ అధ్యక్షులు వంకజరి ఏగొండ, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సురేష్, హరికృష్ణ, బాలకృష్ణ, గౌడ సంఘం సభ్యులు నారాగౌడ్, యాదగౌడ్, కుమార్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

## వాతావరణ శాఖ హెచ్చరించినా పట్టించుకోని ప్రభుత్వం

-మెదక్ మాజీ ఎమ్మెల్యేశశిధర్‌రెడ్డి

**పాపన్నపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** వాతావరణ శాఖ హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు అపార నష్టాలకు గురయ్యారని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ళ శశిధర్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆదివారం పాపన్నపేటలో మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో వర్షాభావం సూచనలు కనిపిస్తున్నాయని ప్రకటించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు సరఫరా చేసేందుకు సిద్దంగా ఉంచిన వరి ధాన్యం అకాల వర్షాలకు తడిసిపోయి మొలకలు ఎత్తుతున్నాయని, దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు నష్టం వాటిల్లిందని, దీంతో రైతులు ఆర్థికంగా, మానసికంగా కష్టనష్టాలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షానికి తడిసిన పంటను కొనుగోలు చేసేలా చూడటంతో పాటు క్షేత్ర స్థాయిలో పంట నష్టం వివరాలను వ్యవసాయం అధికారులతో చేపట్టి రైతులకు ఎకరానికి 10వేల రూపాయల నష్టపరిహారం అందేలా ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా
## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నర్సాపూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

మే 1న నర్సాపూర్ మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించ నున్నట్లు పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, ఐకెపి ఏపిఎం గౌరిశంకర్ లు ఒక సంయుక్త ప్రకటలో తెలిపారు. ఈమేరకు నర్సాపూర్ మండల పరిదిలోని గ్రామాల్లో పిఏసిఎస్ అధ్వర్యంలో కొన్ని గ్రామాల్లో మరియు ఐకెపి అధ్వర్యంలో మరికొన్ని గ్రామాల్లో ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఈ మేరకు ఈ కొనుగోలు కేంద్రాల ప్రారంభం కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అతిథుగా పాల్గొని ఆయన చేతుల మీదుగా ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంబిస్తారని తెలిపారు. ఈకార్యక్రమానికి గ్రామాల్లోని నాయకులు, రైతులు పాల్గొనాలని వారు తెలిపారు.

# అవినీతి ఎమ్మెల్యేల పేర్లను ప్రకటించాలి

**జహీరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** దళిత బంధు పథకంలో వంద మంది ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించారే తప్ప వారి పేర్లను బహిర్గతం చేయాలని ఎంఎస్‌పి సంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ అబ్రహం డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ మాతంగి చిరంజీవి మాట్లాడుతూ వంద మంది అవినీతిక పాల్పడుతున్న వారి చిట్ట తన వద్ద ఉందని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించినా ఎమ్మెల్యేలు ఏఒక్కరు ఆ విషయాన్ని ఖండించలేదని విచారం వ్యక్తం చేశారు. కేసిఆర్ వెంటనే ఆ వంద మంది ఎమ్మెల్యేల పేరు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. సిఎం కేసిఆర్ వంద మంది ఎమ్మెల్యేల పేర్లు బయట పెట్టకుండటే ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యచరణ ఉంటుందని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉల్లాస్, రాజు, బబ్లూ, సుకుమార్, సురేష్, మహేందర్,ప్రభాకర్, చిన్న, కిషోర్, రజిని, శ్రీను, జైసింగ్, జలీల్, చిలపల్ల శ్రీనివాస్, ముజమ్మీల్ తదితరులు పాల్గొన్నారు.




నిరసన నిర్వహిస్తున్న ఎంఎస్‌పి బాధ్యులు



ఎల్గోయిలో మడివాళ మాచిదేవ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

## ఎల్గోయిలో మడివాళ మాచిదేవ్ విగ్రహావిష్కరణ

**ఝరాసంగం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్గోయి గ్రామంలో ఆదివారం మడివాళ మాచిదేవ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్, రాంజోల్ రాచయ్యస్వామి, టిపిసిసి నేత వై నరోత్తం, జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, ఝరాసంగం జడ్పీటిసి సభ్యులు వినీల నరేష్, జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, ఝరాసంగం మండల కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, గ్రామ సర్పంచ్ ఓంకార్‌పాటిల్, కాంగ్రెస్ నాయకులు కె భీమయ్య, గోపాల్, రజక సంఘం జిల్లా నాయకులు అల్గోలు బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## బోరంచ ఆలయంలో శ్రీనివాస్‌గౌడ్ పూజలు

**మనూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న శ్రీ నల్లపోచమ్మ తల్లిని పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రహం శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న శ్రీనివాస్‌గౌడ్‌ను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్‌గౌడ్‌కు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## పేద కుటుంబానికి చేయూత

**వర్గల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణానికి చెందిన చెలిమి ఫౌండేషన్ ప్రతినిధులు 49వ కార్యక్రమంలో భాగంగా వర్గల్ మండలం తునికిఖాల్సా గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చేయూత అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తునికిఖాల్సా గ్రామానికి చెందిన సుందు రాజు(26) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారిది పేద కుటుంబం కావడంతో ఈ విషయం తెలుసుకున్న తాము వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి రూ.3,500 విలువైన నిత్యావసరసరుకులు, 6,500 నగదును అందించడం జరిగిందని తెలిపారు. అలాగే నాగపురి రమేష్ అదనంగా మరో రూ.5వేల ఆర్థిక సహాయం అందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గుర్రం తులసిదాస్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు, నాగపురి రమేష్, టెంట్ నర్సింలు, పెద్దూరి శ్రీనివాస్, చీర్ల యాదగిరి, యాట ఆంజనేయులు, పెద్దిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, భువనగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన నాచగిరి క్షేత్రం



నాచగిరి క్షేత్రంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

**వర్గల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో పాటు ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి నిజాభిషేకాలు, కళ్యాణాలు, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించడం జరిగింది. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్ తదితరులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

-మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి

**గజ్వేల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో గజ్వేల్ ఐఎంఏ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు వేస్తూ అందరికి ఆమోదయోగ్యమైన పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. మేము సైతం సమాజ సేవలో ముందు వరుసలతో ఉంటామని గజ్వేల్ ఐఎంఏ అసోసియేషన్ బృందం ముందుకు రావడం, సరస్వతీ విద్యామందిర్ వేదిక కావడం హర్షణీయమన్నారు. ఐఎంఏ అసోసియేషన్ ద్వారా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణ ప్రముఖ వైద్యుడు డాక్టర్ పెంటాచారి మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్యం అందించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఐఎంఏ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంఎ.రహీం, ఉప్పల మెట్టయ్య, డాక్టర్ పద్యజ్యోతి, డాక్టర్ నరేష్‌బాబు, రమేష్, సంజయ్, శాంతం, దేశబోయిన నర్సింలు, సందీప్, పంగ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్ స్వాధీనం

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్(సిఈఐఆర్) ద్వార పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకోవచ్చని హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ అన్నారు. శనివారం హుస్నాబాద్‌కు చెందిన మహిళ స్కూటీపై వెల్తుండగా సెల్‌ఫోన్ పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ మహేష్ ఆదేశాల మేరకు (సిఈఐఆర్)లో నమోదు చేసుకోగా ఆదివారం ఫోన్ దొరికిన వ్యక్తి సిమ్ కార్డు తీసివేసి తన సిమ్ వేసుకోగా వెబ్‌సైట్ ద్వార వారి వివరాలు తెలుసుకున్న ఎస్ఐ ఆ వ్యక్తి నుండి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఫోన్ పోగొట్టుకున్న మహిళ బందువులకు ఫోన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ ఫోన్ ఎవరు పోగొట్టుకున్నా,ఎవరైనా ఎత్తుకెల్లినా వెంటనే డబ్యూడబ్యూడబ్యూ. సిఈఐఆర్.జివోవి.ఇన్‌లో పూర్తి వివరాలు సమోదు చేసుకుంటే ఆ ఫోన్‌లో ఎలాంటి సిమ్ కార్డు వేసినా తిరిగి పొందే అవకాశం ఉందన్నారు.ఈ పోర్టల్‌ను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



మంత్రి హరీష్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే, ఎంపి

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి, ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారం జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మంత్రి తన్నీరు హరీష్‌రావు, మహమూద్ అలీలకు ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్‌లు బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సయ్యద్ మోమియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ షో ప్రదర్శన



మన్‌కీ బాత్ 100 ఎపిసోడ్ షో ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజలు

**నర్సాపూర్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో ఆదివారం దేశ ప్రదాన మంత్రి మన్ కీ బాత్ 100 వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని నర్సాపూర్ బిజెపి పార్టీ అధ్వర్యంలో నిర్వహించారు. నర్సాపూర్‌లోని అంబెద్కర్ చౌరస్తాలో ప్రదాని నరేంద్ర మోడి మన్‌కీ బాత్ 100 ఎపిసోడ్ షో ను ప్రదర్శించారు. ఈప్రదర్శనలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రదాని మన్ కీ బాత్ షో ను తిలకించారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిఫల్ చైర్మనన్ బిజెపి రాష్ట్ర నాయకులు మురళీయాదవ్, నర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాపగారి పెద్ద రమేశ్‌గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, కౌన్సిలర్‌లు బుచ్చేష్‌యాదవ్, గోడ రాజేందర్, ఎరుకలి యాదగిరి. సంగసాని సురేశ్, లతరమేశ్‌యాదవ్, సునీతబాల్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి నాగరాజు,ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యఓఉలు నీరుడి చంద్రయ్య,బిజెపి భూతన అధ్యక్షులు, బిజెపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు



: వీరబ్రహ్మేంద్రస్వామి అరాధాన మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని కంచరీ బజార్‌లోగల వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం స్వామి వారి అరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.స్వామివారికి అభిషేకం, విశేషపూజలు, స్వామి వ్రతం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మామిడాల దయాకరాచార్యులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు, బీసీ బహుజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ అచార్యులు, అలయ కమిటీ సభ్యులు బిక్షపతిచారి, రవీంద్రచారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

**తొగుట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గౌరయ్య, నర్సింలు కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అదేశాలమేరకు తొగుట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బియ్యం అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిక్కుడు నవీన్, సిద్ది శ్రీనకర్‌రెడ్డి, ముక్కెర కనకయ్య, రాజనర్సు, విష్ణు, బర్ల నరేష్, అనందం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన జుబేర్‌పాషా

**ములుగు, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** ఆదివారం నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జుబేర్‌పాషా మాట్లాడుతూ నూతన సచివాలయంకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టడం హర్షణీయమని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఎన్నడూ జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ హయాంలో జరిగిందని పేర్కొన్నారు.



మంత్రి హరీష్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జుబేర్‌పాషా

## ఇంద్రకరణ్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కంది, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని ఇంద్రకరణ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. 2002-03 విద్యా సంవత్సరంలో 10లో విద్యను అర్జించిన విద్యార్థులు అప్పట్లో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, రాజమల్లయ్య, వెంకటరమణ, మాధవరెడ్డి, మెహర్‌బేగం, వెంకటేశం, విష్ణువర్ధన్‌రెడ్డి, బక్కప్ప, చంద్రకళలను విద్యార్థులు ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఆదివారంను ఆనందోత్సవాలతో జరుపుకుని అందరు కలిసి భోజనాలు స్వీకరించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రాజు

**సదాశివపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని నాగ్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ తమ్ముని కుమారుడి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ దుర్గ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో వైదిక్ దయాగ్నస్టిక్స్ ప్రారంభం

**సదాశివపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** పట్టణంలోని బస్టాండు దగ్గరలో ఆదివారం వైదిక్ దయాగ్నస్టిక్స్ కేంద్రాన్ని మున్సిపల్ వైస్‌చైర్మన్ చింత గోపాల్ బిఆర్ఎస్ యువనేత చింత సాయిప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పులిమామిడి రాజు, బిఆర్ఎస్ నాయకులు శమీ, బిట్ల ప్రేమ్‌కుమార్, సలావుద్దీన్, ప్రవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి 10 శాతం ఆస్తి : శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న విగ్రం శ్రీనివాస్‌గౌడ్

**మనూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తన ఆస్తిలో 10శాతం పేదల సంక్షేమానికి కేటాయిస్తా అని పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రం శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఆదివారం బెల్లాపూర్, రాణాపూర్, ముక్దంపూర్ గ్రామాల్లోని నలుగురు నిరుపేద కుటుంబాలకు నెలకు సరపడా నిత్యావసర సరుకులను పంపిణి చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 90 కుటుంబాలకు ట్రస్ట్‌ద్వార సరుకులను పంపిణి చేస్తున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ గుర్తు చేశారు. తన తండ్రి సర్గీయ రామాగౌడ్ గతంలో నిరుపేదల కుటుంబాల సంక్షేమ కొరకు ఎన్ని కార్యక్రమాలు నిర్వహించారని, అదే స్పూర్తితో తాను సైతం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. కార్యక్రమంలో నాయకులు అంజాగౌడ్, శంకర్‌గౌడ్, రామాగౌడ్, ధానయ్య, మల్లారెడ్డి, కృష్ణమూర్తి, నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

-పాఠశాలలో సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు

**న్యాల్‌కల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో 10లో విద్యను ఆర్జించి ఆయా రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు ఆదివారం కుటుంబ సభ్యులు, అప్పటి ఉపాధ్యాయులుతో కలిసి సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముందు పూర్వ విద్యార్థులు సొంత ఖర్చులతో పాఠశాలలో ఏర్పాటు చేసిన శ్రీసరస్వతి మాత విగ్రహాన్ని బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రారంభించారు. ఈ సందార్భంగా పూర్వ విద్యార్థులు అప్పట్లో విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆశీర్వచానలు అందుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.

**పాపన్నపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...**



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**పాపన్నపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. 1989-90 విద్యా సంవత్సరంలో 10లో విద్యను అందుకున్న విద్యార్థులు ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ఆదివారం పూర్వ విద్యార్థులు కుటంబ సభ్యులతో చేరుకుని అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను పూలమాలలతో,శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. విద్యాను ఆర్జిస్తున్న తరుణంలోని మదుర జ్ఞాపకాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ విఠల్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, కోటయ్య, ఉపాధ్యాయులు జగ్గారెడ్డి, బిచ్చయ్య, సుదర్శన్, ప్రభాకర్, జనార్ధన్, లింగమూర్తి, పూర్వవిద్యార్థులు కల్లేటి సంగమేశ్వర్, పోతేదార్ దుర్గాప్రసాద్, బి కొండరాములు, యు నర్సింలు, రామవరపు వెంకటేశం, టి శ్రీనివాస్, డి అనురాధ, బి మంజుల, కే పద్మ, విజ్ఞాన ప్రసూన్, కె వినోద్, కె అన్నపూర్ణ, శ్రీశైలం, సుదర్శన్‌రావు, వెంకటేశ్వర్‌రాజు, ఏ చంద్ర శేఖర్‌అప్ప, డి విఠల్‌రావు, గుణ, కిషన్, కోదుపాక వెంకటేశం, కె మహేందర్‌గౌడ్, ఎండిరజాక్, తడకల యాదగిరి, మల్లంపేట శ్రీనివాస్, బద్దాపురం సంగమేశ్వర్, సయ్యద్ ఆప్రార్ మోయినోద్దిన్, బేతయ్య కృష్ణ, జహీంగీర్, పాండు, పోచయ్య, శర్మన్, దుర్గయ్య, కుర్మ రాములు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించిన తహసీల్దార్



పోచమ్మ ఆలయంలో వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న తారాసింగ్

**మనూర్, ఏప్రిల్‌న 30, ప్రభాతవార్త:** కల్హేర్ మండలం కడపల్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వెంకటేశంయాదవ్ బహుకరించిన వాటర్ ఫిల్టర్‌ను తహసీల్దార్ తారాసింగ్ ఆదివారం ప్రారంభించారు. దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్న దాత వెంకటేశం రూ. 2 లక్షల రూపాయలు వ్యయం చేసి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వాటర్ ఫిల్టర్‌ను బహుకరించగా తహసీల్దార్ తారసింగ్ ప్రారంభించి దాతను ప్రత్యేకంగా అభినందించారు. అందుకు మందు ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ వ్యాపారి సత్యనారాయణ, రామ్‌శెట్టి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరలో రాజు పూజలు

**సదాశివపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని తాళపల్లి గ్రామంలో కొనసాగుతున్న శ్రీ మల్లకార్జున స్వామి జాతర మహోత్సవాల్లో ఆదివారం పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత పులిమామిడి రాజు పాల్గొన్నారు. జాతర మహోత్సవాలకు హాజరైన రాజును జాతర నిర్వాహకులు సాదరంగా మేళతాళాలతో ఆహ్వానించి శాలువా, పూల మాలలతో సత్కరించారు. ప్రజలను సల్లగా చూడాలని మల్లికార్జునస్వామిని వేడుకున్నట్లు రాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన బాధ్యులు పాల్గొన్నారు.